క్లుప్తంగా

కోటి సంతకాల సేకరణ



నిజామాబాద్‌అర్బన్: దళిత శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపకుడు విశారదన్ మహరాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల పాదయాత్రకు సంఘీభావంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు డీఎస్పీ ప్రతినిధులు తెలిపారు. దళిత శక్తి ప్రోగ్రాంకు అన్ని వర్గాల నుంచి ఎంతో మద్దతు లభిస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు గద్దల రమేష్ మాహరాజ్ సంతోష్, సాయినాథ్, సుదర్శన్, ప్రసాద్, వినోద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అమర వీరులకు ఘన నివాళి



నిజామాబాద్‌నాగారం: కోరేగావ్ యుద్ధంలో అమరులైన మహార్ సైనికులకు ఆదివారం నగరంలో జిల్లా మాలమహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల నాగరాజు, జిల్లా మాలమహానాడు సలహాదారుడు అలుక కిషన్, జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య,నాయకులు అమృత్‌కుమార్, కిష్టయ్య, ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, వెంకటరమణ, సాయన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర ప్రకటించాలి



నిజామాబాద్ కల్చరల్: కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను విడనాడి రైతుల పంటలకు మద్దతు ధర ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెల్పూరు భూమయ్య డిమాండ్ చేశారు. అర్సపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు లక్షలోపు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు గోపాల్, సాయిలు, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో అన్నదానం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ముబారక్‌నగర్ పెద్దమ్మతల్లి ఆలంలో ఆదివారం నూతన సంవత్సరం పురస్కరించుకుని జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు చైర్మన్ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ పీపీ దాదాన్నగారి మధుసూదన్‌రావు, మనోహర్‌రావు, నీలంరెడ్డి, అంజయ్య, జీవన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కల్పతరువు దినోత్సవం



నిజామాబాద్ కల్చరల్: నగరంలోని రామకృష్ణ మిషన్, శ్రీరామకృష్ణ విద్యానికేతన్ సంయుక్త ఆధ్వర్యంలో రామకృష్ణ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం కల్పతరువు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు సముద్రాల మధుసుదనాచారి మాట్లాడుతూ.. భక్తులు కోరిన కోర్కెలు సఫలీకృతం కావడానికి ప్రతియేడు జనవరి 1న కల్పతరువు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ శాస్త్రి, శశిరేఖ, మాధురి, శ్రీనివాసచారి, విద్యార్థులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్‌లో పోలీసు రాజశేఖర్ ఇటీవల ఢిల్లీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం ఆరెంజ్ ట్రావెల్స్ యజమాని ముత్యాల సునీల్‌రెడ్డి పరామర్శించారు. అలాగే కమ్మర్‌పల్లిలో బీజేపీ నాయకుడు సల్లూరి బాలాగౌడ్ ఓ ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించారు.

బొప్పాయి సాగు.. లాభాలు బాగు..

- అంతర పంటగా బంతిపూల సాగుతో అదనపు ఆదాయం
- బుస్సాపూర్‌లో లాభాలు ఆర్జిస్తున్న రైతు లింగారెడ్డి



బుస్సాపూర్‌లో సాగవుతున్న బొప్పాయి పంట, అంతర పంటగా వేసిన బంతి పూలు

బాల్కొండ: బొప్పాయి సాగుతో లాభాలు బాగుంటున్నాయని మెండోరా మండలం బుస్సాపూర్‌లోని రైతు లింగారెడ్డి పేర్కొంటున్నాడు. తన రెండు ఎకరాల భూమిలో బొప్పాయి పంటను సాగు చేస్తు అధిక ఆదాయంతో లాభాలు పొందుతున్నాడని వివరిస్తున్నాడు.

ఎకరానికి రూ.30వేల పెట్టుబడి..

బొప్పాయి సాగుకు ఎకరం భూమిలో వెయ్యి మొక్కలు అవసరం ఉంటాయన్నారు. మొక్కలకే ఎక్కువ ఖర్చు అవుతుందన్నారు. బెడ్ విధానంలో మొక్కలు నాటి, మధ్యలో అంతర్ పంటగా బంతిని సాగు చేశాడు. ఎకారానికి 30 వేల పెట్టుబడి అయిందన్నారు. బొప్పాయి పంట విత్తిన 7వ నెల నుంచి పంట చేతి కందుతుందన్నారు. 7వ నెల నుంచి ఏడాది కాలం పాటు బొప్పాయి పంట చేతికందుతుందన్నారు. ఇలా ఎడాదిన్నరకాలం అవుతుందన్నారు. ఎకానికి రూ.4లక్షల నుంచి రూ.5లక్షల అదాయం బొప్పాయి ద్వారానే వస్తుందన్నారు. అంతర్ పంట ద్వారా మరింత ఆదాయం పెరుగుతుందన్నారు. ప్రస్తుతం అంతర్ పంటగ బంతిని సాగుచేశారు. కిలోకి ప్రస్తుతం రూ.30 పలుకుతుంది. ఎకరానికి 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుందంటున్నారు.

వినూత్నంగా బుస్సాపూర్ రైతులు..

వ్యవసాయంలో బుస్సాపూర్ ప్రత్యేకతను చాటుకుంటుంది. బుస్సాపూర్‌లో పలువురు రైతులు వినూత్నమైన పంటలను సాగు చేస్తుంటారు. ఓ రైతు జామ తోటను సాగు చేస్తున్నారు. మరో రైతు శ్రీ గందం సాగు చేస్తున్నారు. రైతులు సంప్రదాయ పంటలకు స్వస్తిపలికి ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టిసారిస్తే లాభాలు పొందవచ్చని వ్యవసాయ అధికారులు అంటున్నారు.

పెట్టుబడి తక్కువనే ఉంది..



బొప్పాయి సాగులో పెట్టుబడి తక్కువగానే ఉంది. అంతే కాకుండ దిగుబడి కూడ బాగుటుందని ఆశిస్తున్నాను. ఇప్పటి వరకు బొప్పాయి కాయాలు బాగానే వచ్చాయి. బంతి పూలు కూడ చేతికస్తున్నాయి. రైతులు ప్రత్యమ్నాయ పంటల వైపు మొగ్గ చూపాలి.

– లింగారెడ్డి, రైతు, బుస్సాపూర్

సాగర తీరంలో ఇటుక దందా!

- ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ప్రాంతంలో ఇటుక బట్టీల ఏర్పాటు
- పట్టించుకోని అధికారులు



బస్సాపూర్ శివారులోని ప్రాజెక్ట్ ముంపు భూముల్లో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీ

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ తీరంలో ఇటుక దందాను జోరుగా సాగుతోంది. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండనే ఇటుక బట్టీలను ఇష్టారీతిలో ఏర్పాటు చేసి దందాను మూడు లారీలు.. ఆరు ట్రాక్టర్లుగా కొనసాగిస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.

అనుమతులు లేకుండానే..

ఇటుక బట్టీలు ఏర్పాటు చేయాలంటే గ్రామ పంచాయతీ అనుమతి ఉండాలి. రెవెన్యూ, ట్రాన్స్‌కో, మైనింగ్, పర్యావరణ శాఖ అనుమతి ఉండాలి. కానీ అవేమి ఇక్కడ కనిపించవు. అధికారులకు మాముళ్లు ముట్టజెప్పితే అన్ని అనుమతులు వచ్చినట్టే. అనుమతులు లేవని నోటీసులు అందించాం అంటు అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. కానీ ఎక్కడ కనీస చర్యలు చేపట్టడంలేదు. దీంతో అడ్డుఅదుపు లేకుండ ఇటుక దందా సాగుతుంది. అలాగే ఇటుక బట్టీల వద్ద మట్టిని తడుపుటకు కావాల్సిన నీటిని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి మోటార్ల ద్వారా తోడుకుంటున్నారు. గతంలో బాల్కొండ ఆతహసీల్దార్‌కు ప్రతి నెల ఇటుక బట్టీల యజమానుల ద్వారా ఒక్కో బట్టీ నుంచి నెలకు రూ. 5వేల ముడుపులు అందినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు నివేదిక ఇచ్చారు. దీంతో సదరు అధికారిని తప్పించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఖాళీ చేయాలని చెప్పాం..

ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ భూమిలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలను ఖాళీ చేయమని ఇదివరకే నిర్వాహకులను ఆదేశించాం. సమస్యను మైనింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వెంటనే బట్టీలను ఖాళీ చేయించేలా చర్యలు తీసుకుంటాం.

– వినోద్, తహసీల్దార్, బాల్కొండ



ముప్కాల్ మండలం నల్లూర్ శివారులో ఎస్సారెస్పీ ఆనకట్ట కింద ఏర్పాటు చేసిన ఇటుక బట్టీ

అమర వీరులకు ఘన నివాళి



అంబేడ్కర్ విగ్రహానికికు పూలమాల వేసి, అమర వీరులకు నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో అమర వీరుల స్తూపం నిర్మించి బీమా గోరెగావ్ యుద్ధ అమర వీరులకు నివాళులు అర్పించారు. అంతకుముందు వారు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘ నాయకులు మాట్లాడుతూ.. గొరేగావ్‌లో యుద్ధం తర్వాతనే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు విద్యా హక్కుతో పాటు సామాజిక గుర్తింపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కొక్కెర భూమన్న, మూగ ప్రభాకర్, ప్రదీప్, నారాయణ, ఆవుల అశోక్, పింజ అశోక్, పింజ భుమేష్, పఠాని రాము, జాదవ్ రాజు, డాన్ శీను తదితరులు ఉన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నిజామాబాద్‌నాగారం: నగరంలోని జెడ్పీ కార్యాలయంలో ఆదివారం జిల్లా పరిషత్‌చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు ఎస్‌టీయు (స్టేట్ టీచర్స్ యూనియన్) నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, కార్యదర్శి ధర్మేందర్, కోశాధికారి అఫ్జల్‌భేగ్, సభ్యులు పాల్గొన్నారు. అలాగే దివ్యాంగుల యూనియన్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను జెడ్పీ చైర్మన్ ఆవిష్కరించారు. డీఆర్డీవో చందర్‌నాయక్, డీపీవో జయసుధ, ఏపీడీ సంజీవ్‌కుమార్, ఎంపీడీవోలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నిజామాబాద్ కల్చరల్: నగరంలోని గాజుల్‌పేట్ సంతాచారి మఠంలో ఆదివారం ప్రముఖ ధార్మికవేత్త శశికాంత్‌జోషి శుభం దినసూచి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కంజర్‌కర్ భూపతిరావు, సంపత్‌కుమారచారి, రొట్టె సురేష్, దివాకర్ రెంజల్‌కర్ తదితర బ్రాహ్మణ ప్రతినిధులు పాల్గొన్నారు.

మెయిన్స్‌లో అవకాశం కల్పించాలి



మాట్లాడుతున్న టీజీవీపీ డివిజన్ నాయకులు

ఆర్మూర్‌టౌన్: పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా రన్నింగ్‌లో అర్హత సాధించిన వారికి మెయిన్స్‌లో అవకాశం కల్పించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ డివిజన్ ఇన్‌చార్జి అంజి డిమాండ్ చేశారు. పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థులకు లాంగ్‌జంప్, దేహదారుఢ్య పరీక్షలలో అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 70 శాతంపైన అభ్యర్థులు లాంగ్‌జంప్‌లో అర్హత సాధించలేకపోయారన్నారు. ఏ రాష్ట్రంలో కూడా పోలీస్ నియామకాలకు లాంగ్‌జంప్ 4మీటర్లు లేదన్నారు. ప్రభుత్వం అభ్యర్థుల విషయంలో ఆలోచించి మెయిన్స్‌కు అర్హత కల్పించాలన్నారు. డివిజన్ నాయకులు వికష, రుచిత్‌లు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



జాన్కంపేట్ చర్చిలో నృత్యం చేస్తున్న చిన్నారులు

వేల్పూర్: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఆదివారం ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండలంలోని పలు చర్చిల్లో క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కోటగిరి/ఎడపల్లి: కొత్త సంవత్సరం పురస్కరించుకొని ఆదివారం కోటగిరి, పోతంగల్ ఉమ్మడి మండలాలకు చెందిన ప్రజాప్రతినిదులు, బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని స్పీకర్ నివాసానికి తరలివెళ్లి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఉభయ జిల్లాల డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కలెక్టరేట్‌లో కలెక్టర్ నారాయణరెడ్డికి 100స్మైల్ ఫౌండేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

బోధన్‌రూరల్(బోధన్): మండలంలోని జాడిజమాల్‌పూర్ గ్రామంలో గల అనాథ వృద్ధాశ్రమ వృద్ధులకు బోధన్‌కు చెందిన ఎన్ఆర్ఐ పవన్ రాజా తండ్రి, వ్యాపారవేత్త నర్సింహ రావు ఆధ్వర్యంలో బట్టలు, పండ్లు పంపిణీ చేశారు.

నవీపేట: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఆదివారం జన వికాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగావ వారు కేక్ కట్ చేసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.



స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు







కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న 100స్మైల్ సభ్యులు.. నవీపేటలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సభ్యులు.. వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

14వ రోజుకు చేరిన దీక్షలు



బోధన్ పట్టణంలో దీక్షలో కూర్చున్న విద్యార్థి జేఏసీ నాయకులు

బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌ను జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తు పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు ఆదివారం 14వ రోజుకు చేరాయి.

ఈ దీక్షల్లో బోధన్ విద్యార్థి జేఏసీ నాయకులు శివకుమార్, జునైద్ అహ్మద్, సచిన్ పటేల్, రాంచదర్, ఎత్తొండ రాజేందర్, న్యాయవాదులు అప్సర్ పాషా, పల్లె శంకర్‌లు కూర్చున్నారు. దీక్షలను వివిధ సంఘాల నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు.

సమాచారం..

ధర్మ మార్గంలో నడవాలి

ఆర్మూర్‌టౌన్: సమాజంలో ప్రతిఒక్కరు ధర్మమార్గంలో నడుచుకోవాలని పరమానంద్ మహారాజ్ అన్నారు. పట్టణంలోని క్షత్రీయ ఫంక్షన్‌హాల్‌లో భగవత్ పారాయణం ప్రవచనాలను ఆదివారం ఆయన భక్తులకు వివరించారు. అనంతరం యజ్ఞం, అన్నదానం నిర్వహించారు.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ ఉంటుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



శబరిమలకు తరలిన స్వాములు

కోటగిరి: మండలకేంద్రంలో దీక్ష చేపట్టిన అయ్యప్ప మాలధారులు ఆదివారం శబరిమల యాత్రకు బయలుదేరారు. అంతకుముందు స్వాములు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇరుముడిలను కట్టుకున్నారు. 5న శబరిమలలో అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుంటామని స్వాములు పేర్కొన్నారు.

ఉత్సాహంగా ఫుడ్‌ఫెస్టివల్

మోర్తాడ్: మండలంలోని తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు నోరూరించే వంటకాలతో ఫుడ్‌ఫెస్టివల్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. హెచ్‌ఎం రాజేందర్ మాట్లాడుతూ.. ఫుడ్ ఫెస్టివల్‌తో విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు వంటకాలను పరిశీలించి, ఉత్తమ వంటకాలు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



విద్యార్థులు తయారు చేసిన వంటకాలను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

బహుజనులు రాజ్యాధికారం సాధించాలి



వీరన్న చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పిస్తున్న నాయకులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): సీపీయూఎస్ఐ వ్యవస్థాపకుడు మారోజు వీరన్న స్ఫూర్తితో దళిత, బహుజనులు రాజ్యాధికారం సాధించాలని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్ట్ పార్టీ (బహుజన డెమోక్రసీ) నాయకులు మల్లికార్జున్ పేర్కొన్నారు. నగరశివారులోని బోర్గాం(పి)లోగల శ్రామికనగర్‌లో ఆదివారం ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్ట్ పార్టీ (బహుజన డెమోక్రసీ) ఆధ్వర్యంలో మారోజు వీరన్న 61వ జయంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా వారు వీరన్న చిత్రపటానికి పూలమాలలేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మల్లికార్జున్ మాట్లాడుతూ.. దళిత, బహుజనులు, ఆదివాసీలు ఏకం కావాలని, వీరన్న స్ఫూర్తితో కుల వర్గ పోరాటాలు నిర్మిస్తామన్నారు.

బోరు మోటారు అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలోని కట్టకింది హనుమాన్ ఆలయానికి ఆదివారం ఎంపీపీ పస్క నర్సయ్య బోరు బావి మోటారు సెట్టును విరాళంగా అందజేశారు. ఆదివారం ఎంపీపీ మోటారును ప్రారంభించారు. సర్పంచ్ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ ఉమ్మడి ఆర్మూర్ మండల అధ్యక్షుడు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా కమ్మ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ సిటీ/నిజామాబాద్ అర్బన్: నిజామాబాద్ రూరల్ మండలం మాధవనగర్ జిల్లా కమ్మ సంఘ భవనంలో ఆదివారం జిల్లా కమ్మ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కమ్మ సంఘం నూతన అధ్యక్షురాలిగా అప్పనేని లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పరుచూరి పవన్ కుమార్, సహాయ కార్యదర్శిలుగా నాగళ్ళ శ్రీనివాస్, సురేష్, కోశాధికారిగా ఉప్పనేని అప్పారావు, కోఆప్షన్ సభ్యుడిగా వేములపల్లి గోపీచంద్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో కమ్మ సంఘం నాయకులు పోలవరపు సుబ్బారావు, ములకల ఉమామహేశ్వరరావు, ఏవీఎస్ నారాయణ, వెలగపూడి కేశవరావు, రాయుడు ఆంజనేయులు, గంట సాంబశివరావు, మురకొండ మధు, పాటిబండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.